క్లుప్తంగా

1న బంజారా భవన్‌లో సెమినార్



సోమ్లానాయక్‌ను పరామర్శిస్తున్న నాయకులు

ఖమ్మంఅర్బన్: ఖమ్మంలోని బంజారా భవన్‌లో వచ్చేనెల 1న సెమినార్ నిర్వహిస్తున్నట్లు ఆలిండియా బంజారా సేవా సంఘం నాయకుడు బానోత్ బహ్మీనాయక్ తెలిపారు. గత ప్రభుత్వం ఎస్టీ జనాభా ప్రాతిపదికన పది శాతం రిజర్వేషన్ కల్పిస్తే, కొందరు కోర్టును ఆశ్రయించి గిరిజనులకు ఆరు శాతమే ఉండాలని స్టే తీసుకొచ్చారని తెలిపారు. దీంతో ఉద్యోగ, విద్యారంగంలో నష్టపోనున్న చర్చించేందుకు ఏర్పాటుచేసిన సెమినార్‌ను విజయవంతం చేయాలని కోరారు. కాగా, అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షుడు బానోతు సోమ్లానాయక్‌ను మంగళవారం గిరిజన సంఘం నాయకులు పరామర్శించారు. ట్రైకార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రామచంద్ర నాయక్, పద్మశ్రీ అవార్డు గ్రహీత కేతావత్ సోమలాల్ నాయక్, న్యాయవాది తేజావత్ జోగ్రామ్ నాయక్‌తో పాటు మోహన్ సింగ్, పడతీయ నాయక్ తదితరులు ఆయనను పరామర్శించి మాట్లాడారు.

'ఉపాధి' పనులపై సోషల్ ఆడిట్



నివేదికలు పరిశీలిస్తున్న దృశ్యం

నేలకొండపల్లి: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై మంగళవారం సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈమేరకు మండలంలోని కోనాయిగూడెంలో తొలుత గత ఏడాదిలో చేసిన పనులను పరిశీలించాక.. కూలీల ఇంటింటా తిరిగి చేసిన పనులను గురించి అడిగి తెలుసుకుని మస్టర్లను తనిఖీ చేశారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన గ్రామసభలో సోషల్ ఆడిట్ డీపీఆర్ నరసింహా గ్రామంలో జరిగిన ఏడాది పనులపై నివేదికను చదివి వినిపించగా.. ఎవరూ అభ్యంతరాలు చెప్పకపోవడంతో అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం నేలకొండపల్లి ఈజీఎస్ ఏపీఓ ఆర్.సునీత మాట్లాడుతూ.. ఉపాధి పని అడిగిన ప్రతీ ఒక్కరికి పని కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈసీ శేషగిరిరావు, వీ.ఎస్.ఏ. సురేష్, టెక్నికల్ అసిస్టెంట్ నాగేంద్ర, యాకయ్య, పంచాయతీ కార్యదర్శి బోళ్ల వీరబాబు, ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకుడు తిగుళ్ల భాస్కర్, ఉపాధి మేట్‌లు, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ ఆధ్వర్యాన మజ్జిగ పంపిణీ



మజ్జిగ పంపిణీ చేస్తున్న సొసైటీ ప్రతినిధులు

నేలకొండపల్లి: భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ప్రధాన కార్యదర్శి తెల్లగొర్ల లింగస్వామి కుమార్తె తెల్లగొర్ల సౌమ్య పుట్టిన రోజు సందర్భంగా మండలకేంద్రంలో మంగళవారం సొసైటీ వారి చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులు టి.లింగస్వామి, యలమద్ది లెనిన్, రాయపూడి నారాయణరావు, సయ్యద్ ఖాసీం, కడియాల నరేష్, ప్రెస్‌క్లబ్ ప్రతినిధులు వల్లమూడి వెంకటేశ్వర్లు, మల్లేబోయిన ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	38	బచ్చలికూర	4
వంకాయ	20		20
బెండకాయ	36	పాలకూర	3
పచ్చిమిర్చి	88		20
కాకర	50	చుక్కకూర	3
బీర	66		20
దొండ	26	తోటకూర	4
పొట్లకాయ	40		20
చిక్కుడు	110	గోంగూర	4
గోరుచిక్కుడు	50		20
క్యాబేజీ	24	మెంతికూర	3
క్యాలీఫ్లవర్	24		20
ఆలుగడ్డ	34	కొత్తిమీర	1
చామగడ్డ	50		30
క్యారెట్	46	పుదీన	1
క్యాప్సికం	60		20

–ఖమ్మం వ్యవసాయం

చెదిరిన చెరువుమాధారం..!

ఒకప్పుడు విస్తీర్ణంగా ఉన్న చెరువుమాధారం చెరువు ఏటేటా కుదించుకుపోతోంది. పటిష్ట నిఘా లేకపోవడంతో వందల ఎకరాలు కబ్జాకు గురవుతున్నాయి. అడిగేవారు లేరని చెరువు చుట్టూ ఆక్రమించుకుని యథేచ్ఛగా సాగు చేస్తున్నారు. కొత్తగా వచ్చిన చెరువు పాలకవర్గం.. ఆక్రమణపై చెరువు ఆయకట్టు హద్దులు తేల్చాలని లేకుంటే నిరాహార దీక్ష చేస్తామని అధికారులకు ఫిర్యాదులు చేయడంతో చెరువు ఆక్రమణపై కదలికలు ప్రారంభమయ్యాయి.



చెరువుమాధారం చెరువులో కందకాలు తీస్తున్న జేసీబీ

ఏటేటా కబ్జాకు గురవుతున్న చెరువు

- 200 ఎకరాల భూమి మాయం
- అడ్డగోలుగా మట్టి తోలకాలు, భూ ఆక్రమణలు
- హద్దులు నిర్ధారించాలని సొసైటీ సభ్యుల వినతి
- కదిలిన అధికార యంత్రాంగం

నేలకొండపల్లి: మండలంలోని చెరువుమాధారం చెరువు ఆయకట్టు కింద చెరువుమాధారం, రాయగూడెం, భైరవునిపల్లి, మంగాపురంతండా, రాజారాంపేట గ్రామాలకు చెందిన మత్స్యకారులు చెరువు మీదే ఆధారపడి జీవిస్తున్నారు. ఒకప్పుడు చెరువు ఆయకట్టు 1,200 ఎకరాల విస్తీర్ణంలో ఉండగా.. అది క్రమక్రమంగా 830 ఎకరాలకు కుదించుకుపోయింది. ఈనేపథ్యాన ప్రభుత్వం కూడా 830 మందికి సభ్యత్వం ఇచ్చింది. కానీ ప్రస్తుతం ఆ ఆయకట్టు కూడా కనిపించడం లేదు. దాదాపు 200 ఎకరాల వరకు ఆక్రమణకు గురైనట్లు సభ్యులు ఆరోపిస్తున్నారు.

కలెక్టర్‌కు ఫిర్యాదులు..

భూములు ధరలకు రెక్కలు రావడంతో ఆక్రమణ ఆగడం లేదు. చెరువుమాధారం చెరువును చుట్టుపక్కల వారు ఆక్రమించుకోవడంతో చెరువు విస్తీర్ణం ఏటేటా తగ్గుతుందని కలెక్టర్ వీ.పీ.గౌతమ్‌తో పాటు మత్స్యశాఖ అధికారులు, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులకు సొసైటీ సభ్యులు ఫిర్యాదులు చేశారు. చెరువు హద్దులు చేసి అప్పగిస్తే తామే కంచె ఏర్పాటు చేసుకుంటామని పేర్కొన్నారు. లేని పక్షంలో నిరాహార దీక్షకు దిగుతామని హెచ్చరిస్తున్నారు.

కదిలిన అధికార యంత్రాంగం..

చెరువుమాధారం సొసైటీ సభ్యుల ఫిర్యాదుల మేరకు అధికార యంత్రాంగం కదిలింది. చెరువుమాధారం చెరువును ఇరిగేషన్ అధికారులు సందర్శించి క్షేత్రస్థాయిలో ఆక్రమణలపై ఆరా తీసి ఆక్రమణ చేసి వేసిన కట్టను తొలిగించే పనిలో నిమగ్నమయ్యారు. అదే విధంగా మత్స్యశాఖ అధికారులు సైతం చెరువును సందర్శించడంతో ఆక్రమణదారుల్లో వణుకు మొదలైందనే చెప్పొచ్చు.

యథేచ్ఛగా మట్టి తోలకాలు..



ప్రమాదకరంగా ఉన్న కందకాలు

చెరువు మట్టి తోలకాలలో నిబంధనలు పాటించకుండా తవ్వకాలు చేపడుతున్నారు. ఈ విషయమై జిల్లా మత్స్యశాఖ అధికారి ఆంజనేయస్వామి పై అధికారులకు విన్నవించడం విశేషం. ఎక్కడ పడితే అక్కడ చెరువులో గుంతలు పెట్టి మట్టి తీయడంతో ఇటు అధికారులు, సొసైటీ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. భవిష్యత్‌లో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా నిబంధనల మేరకు మట్టి తవ్వకాలు జరిగేలా చూడాలని సభ్యులు కోరుతున్నారు.

ఆక్రమిస్తే సహించేది లేదు..



చెరువులను ఆక్రమిస్తే ఎంతటి వారైనా సహించేది లేదు. ఇంచు ఆక్రమించినట్లు తేలినా చర్యలు తీవ్రంగా ఉంటాయి. అవసరమైతే కేసులు కూడా పెట్టేందుకు వెనకాడేది లేదు. చెరువులో నిబంధనలు మేరకు మాత్రమే మట్టి తొలకాలు చేపట్టాలి.

– మన్మధరావు, డీఈఈ ఇరిగేషన్

కందకాలతో ప్రమాదాలు..



చెరువులలో మట్టి కోసం తీసే కందకాలలో భవిష్యత్‌లో మత్స్యకారులకు ప్రమాదం పొంచి ఉంది. ఈవిషయంపై సంబంధిత అధికారులకు తెలియజేశా. నిబంధనల మేరకు మట్టి తీసేలా చర్యలు తీసుకోవాలి.

– అంజనేయస్వామి, జిల్లా మత్స్యశాఖ అధికారి

హద్దులు కేటాయించాలి..



చెరువుమాధారం చెరువు విస్తీర్ణంపై సర్వే చేపట్టి హద్దులు కేటాయించాలి. ఆక్రమణపై సమగ్ర విచారణ జరిపించి చెరువు స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలి. లేకపోతే సొసైటీ పాలకవర్గం సభ్యులు నిరాహార దీక్ష చేసేందుకు సిద్ధంగా ఉన్నాం.

– దీరావత్ రాధాకృష్ణమూర్తి, సొసైటీ ఉపాధ్యక్షుడు

'నకిలీ'పై అప్రమత్తంగా ఉండాలి



విత్తన దుకాణంలో తనిఖీ చేస్తున్న సీఐ, ఏఓ

కూసుమంచి: రైతులు నకిలీ విత్తనాలపై అప్రమత్తంగా ఉండాలని కూసుమంచి ఏడీఏ విజయచంద్ర సూచించారు. మంగళవారం కూసుమంచిలోని రైతువేదికలో నిర్వహించిన రైతుల అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. లైసెన్సులు కలిగిన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని, తప్పకుండా రసీదు పొందాలని సూచించారు. అలాగే రైతులు వేసవి దుక్కులు దున్నుకోవడం, మట్టి పరీక్షలు చేయించుకోవడం వలన కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. రైతులు వరి పంట అవశేషాలను తగులబెట్టడం వలన భూమిలో మేలు చేసే సూక్ష్మక్రిములు నశిస్తాయని, అగ్నిప్రమాదాలు సంభవిస్తాయని, దీన్ని రైతులు గ్రహించాలన్నారు. సమావేశంలో ఏఓ వాణితో పాటు ఏఈఓలు పాల్గొన్నారు.

దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు..

రఘునాథపాలెం: మండలంలోని పలు విత్తన విక్రయ దుకాణాల్లో పోలీసు, వ్యవసాయశాఖ సంయుక్త ఆధ్వర్యాన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ నేపథ్యాన రఘునాథపాలెంలోని పలు గ్రామాల్లో ఏసీపీ రమణమూర్తి పర్యవేక్షణలో సీఐ శ్రీహరి, మండల వ్యవసాయశాఖ అధికారి ఇంటూరి భాస్కరరావు, సిబ్బంది తనిఖీలు చేపట్టారు. విత్తనాలు, ఎరువుల దుకాణాలతో పాటు వాటికి సంబంధించిన గోడౌన్లలో విత్తనాల స్టాక్ వివరాలు, బిల్లులు, పలు రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. రైతులకు ఎవరైనా నష్టం కలిగేలా నకిలీ విత్తనాలు అమ్మితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి..

కామేపల్లి: రైతులు పచ్చిరొట్ట విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి భూక్యా తారాదేవి అన్నారు. మండలంలోని కామేపల్లి, కొండాయిగూడెం సొసైటీ కార్యాలయంలో జీలుగ, జనుము పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్సులను రైతులు తమ క్లస్టర్ పరిధిలోని ఏఈఓలకు అందివ్వాలని సూచించారు.

క్రైం కార్నర్

విద్యుత్ మోటార్ చోరీ..

నేలకొండపల్లి: వ్యవసాయ విద్యుత్ మోటార్ చోరీకి గురైంది. బాధితుడు కథనం ప్రకారం.. మండలంలోని భైరవునపల్లి గ్రామానికి చెందిన మల్లెబోయిన వెంకటేశ్వర్లు అనే రైతుకు సంబంధించిన వ్యవసాయ బావి వద్ద 5 హెచ్‌పీ మోటార్‌ను మంగళవారం దొంగలు చోరీ చేశారు. దీంతో దాదాపు రూ.40 వేల విలువైన విద్యుత్ మోటార్‌ను దొంగిలించారని బాధితుడు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

సురక్ష ఆస్పత్రికి జరిమానా..

ఖమ్మంమయూరిసెంటర్: ఆస్పత్రికి సంబంధించిన బయో, మెడికల్ వ్యర్థాలను రోడ్డు వెంట వేయడం, డంపింగ్‌యార్డ్‌కు తరలించడం చేస్తున్న సురక్ష ఆస్పత్రి యాజమాన్యానికి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు అపరాధ రుసుం విధించారు. డంపింగ్‌యార్డ్‌కు బయో, మెడికల్ వ్యర్థాలు తరలించవద్దనే నిబంధనలు ఉన్నా, అవేమి పట్టించుకోకుండా వ్యర్థాలను డంపింగ్‌యార్డ్‌కు తీసుకొచ్చి రోడ్డు వెంట పడేయడంతో రూ.10వేల పెనాల్టీ విధించినట్లు కేఎంసీ అధికారులు తెలిపారు.

డ్రెయినేజీ ఆక్రమణపై ఫిర్యాదు..

నేలకొండపల్లి: మండలంలోని సదాశివాపురం గ్రామపంచాయతీలో పంచాయతీకి చెందిన స్థలంలో గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఇటీవల డ్రెయినేజీ ఆక్రమించి ప్రహరీ నిర్మించేందుకు పనులు చేపట్టాడు. దీంతో పంచాయతీ కార్యదర్శి పంచాయతీకి చెందిన స్థలంలో పనులు చేపట్టవద్దని చెప్పాడు. కాగా, అధికారులు ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉండగా.. ఇదే అదునుగా భావించి తిరిగి ప్రహరీ పనులు మంగళవారం ప్రారంభించారు. విషయం తెలుసుకున్న మండల పంచాయతీ అధికారి సీహెచ్.శివ, పంచాయతీ కార్యదర్శి మహేష్‌తో కలిసి ఘటన స్థలానికి చేరుకుని పనులు నిలిపివేశారు. గతంలో చెప్పినా పట్టించుకోకుండా అదే పనులు చేయిస్తున్న యజమాని, సుతారీ మేస్త్రీలపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు కార్యదర్శి తెలిపారు. ఈమేరకు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమిస్తే సహించేది లేదని ఎంపీఓ శివ హెచ్చరించారు.

కారు ఢీకొని ఇద్దరికి తీవ్రగాయాలు..

నేలకొండపల్లి: బైక్‌ను కారు ఢీకొట్టిన ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని అమ్మగూడెం గ్రామానికి చెందిన కె.ఉదయ్, ఎ.వెంకటేష్‌లు బైక్‌పై మంగళవారం కూసుమంచి వైపు వెళ్తున్నారు. ఈక్రమంలో మోటాపురం శివారు వద్దకు రాగానే బైక్‌ను కారు ఢీకొట్టింది. దీంతో వారిద్దరికి తీవ్రగాయాలు కాగా 108లో స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి ఆపై ఖమ్మం తరలించారు.

మేకలు తగిలి దంపతులకు..

నేలకొండపల్లి: బైక్‌పై వస్తున్న దంపతులకు మేకలు తగిలి కిందపడగా తీవ్ర గాయాలయ్యాయి. బాధితుల కథనం ప్రకారం.. సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలంలోని పాలారాం గ్రామానికి చెందిన దారావత్ రాము, సీతమ్మ దంపతులు మంగళవారం బైక్‌పై ముదిగొండ మండలంలోని బాణాపురంలో ఓ శుభకార్యానికి వెళ్తున్నారు. ఈక్రమంలో మండలంలోని బోదులబండ వద్దకు రాగానే మేకల గుంపు ఒక్కసారిగా అడ్డురావడంతో వాటికి తగిలి కిందపడ్డారు. దీంతో తీవ్రగాయాలైన వారిని స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

బైక్ అదుపుతప్పి వ్యక్తికి..

కామేపల్లి: ప్రమాదశాత్తు ద్విచక్రవాహనం అదుపు తప్పి పల్టీకొట్టిన ఘటనలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. బర్లగూడెం గ్రామానికి చెందిన డి.జోడియా అనే వ్యక్తి లింగాల వైపు బైక్‌పై వెళ్తుండగా మార్గమధ్యలోని బండిపాడు అంజనేయస్వామి దేవాలయం వద్ద మూలమలుపు వద్ద బైక్ అదుపు తప్పి పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో జోడియా కాలు విరగగా.. 108లో ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక 'సురవరం'



నివాళులర్పిస్తున్న కవులు, తెలంగాణ ఉద్యమకారులు

ఖమ్మంగాంధీచౌక్: తెలంగాణ ఆత్మ గౌరవ ప్రతీక, ప్రముఖ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి అని కవులు, తెలంగాణ ఉద్యమకారులు పేర్కొన్నారు. సురవరం జయంతిని పురస్కరించుకొని నగరంలోని అమరవీరుల స్తూపం వద్ద ఆయనకు ఉద్యమకారులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. తెలంగాణ సాంఘీక, రాజకీయ చైతన్యానికి సురవరం దిక్సూచి అన్నారు. పత్రికా సంపాదకునిగా, పరిశోధకునిగా, రచయితగా, ఉద్యమకారునిగా రాజకీయ నాయకునిగా సురవరం బహుముఖ ప్ర/జ్ఞాశీలి అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యకారులు, కవులు ములక సురేష్, బొమ్మెర రాంమ్మూర్తి, డోకుపర్తి సుబ్బారావు, సతీష్, దశరథ, రామ్, బి.సత్యనారాయణ, భాస్కర్, బాబు, శోభనాద్రి, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

వీఓఏకు నివాళి..

తిరుమలాయపాలెం: మండల పరిధిలోని ఏలువారిగూడెం గ్రామానికి చెందిన ఐకేపీ వీవోఏ కంచరకుంట్ల పద్మ (50) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. మృతదేహాన్ని ఐకేపీ ఏపీఎం అలివేలు మంగమ్మ సందర్శించి నివాళులర్పించారు. మృతదేహాన్ని సందర్శించిన వారిలో మాజీ సర్పంచ్ దేవారం దేవేందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గాజుల ఉపేందర్, వీఓఏ జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సుశీల, సీసీలు, వీవోలు, తదితరులు పాల్గొన్నారు.

సావర్కార్‌కు బీజేపీ నాయకులు..



నివాళులర్పిస్తున్న బీజేపీ నేతలు

ఖమ్మం మామిళ్లగూడెం: బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మార్తి వీరభద్రప్రసాద్ ఆధ్వర్యాన స్వాతంత్ర్య ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన వినాయక దామోదర్ సావర్కార్‌కు మంగళవారం ఖమ్మంలోని 26వ డివిజన్‌లో ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు మంద సరస్వతి, నాయకులు ఆకుల మురళి, నాగేంద్రరావు, మారుతి విశాలి, పాపని నాగ, మనీ, శేషాద్రి, శిరోమణి, సత్యనారాయణ శర్మ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

వినతుల వెల్లువ..

ఆహార నాణ్యత ప్రమాణాలు పాటించేలా చూడాలి..



వినతి పత్రం అందజేస్తున్న బీఎస్పీ నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: ఆహార నాణ్యత ప్రమాణాలు పాటించని హోటళ్లు, రెస్టారెంట్లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఎస్పీ ఆధ్వర్యాన మంగళవారం అదనపు కలెక్టర్ మధుసూదన్‌కు వినతిపత్రం అందజేశారు. ఖమ్మంలో రోజురోజుకు పుట్టగొడుగుల్లా హోటళ్లు పుట్టుకొస్తున్నాయని, కనీస ప్రభుత్వ నిబంధనలు పాటించలేదని ఆరోపించారు. ఇటీవల కాలంలో అనేక హోటళ్లు నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను వండుతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నాయని అన్నారు. వినతి అందించిన వారిలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగేశ్వరరావు, మిర్యాల నాగరాజు, నాయకులు వీరభద్రం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి..



ఎస్ఈకు వినతి పత్రం ఇస్తున్న సంఘం ప్రతినిధులు

ఖమ్మంవ్యవసాయం: విద్యుత్ సంస్థలో నెలకొన్న ఉద్యోగుల, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యూఈఈయూ(సీఐటీయూ అనుబంధం) యూనియన్ ప్రతినిధులు మంగళవారం జిల్లా ఎన్పీడీసీఎల్ సర్కిల్ ఆపరేషన్స్ ఎస్ఈ ఎ.సురేందర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. జెన్కో, ట్రాన్స్‌కో పరిధిలో పనిచేసే ఉద్యోగులు, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, ఉపాధి కోల్పోయిన ప్రైవేటు విద్యుత్ బిల్ కలెక్టర్లను ఆదుకోవాలని, ఆర్టిజన్లు, పీసురేటు మీటర్ రీడర్లు, అన్‌మాన్, స్టోర్ హమాలీ వంటి కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆర్టిజన్లను రెగ్యులర్ చేయాలని, పెండింగ్ డీఏలు, ఏరియర్స్‌ను వెంటనే చెల్లించాలని, సర్వీసులకు అనుగుణంగా కార్మికులను పెంచాలని డిమాండ్ చేశారు. ఐదేళ్లుగా నిలిచిపోయిన ప్రమోషన్లను వెంటనే ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమం సంఘం కంపెనీ కార్యదర్శి ఎం.ప్రసాద్, జిల్లా అధ్యక్షురాలు బి.పుష్పరాణి, కార్యదర్శి కామినేని నాగేశ్వరరావు, గంట శ్రీనివాసరావు, ఎల్వీ కృష్ణారావు, బోడపట్ల కృష్ణయ్య, పి.సత్యనారాయణ, నరేష్, జగన్, రహీం తదితరులు పాల్గొన్నారు.

డీఈఓకు ఎఫ్‌పీఎస్‌టీ నాయకుల వినతి



వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

ఖమ్మం సహకారనగర్: సైన్స్ ఉపాధ్యాయులతో 6, 7వ తరగతుల గణిత సబ్జెక్టులను బోధించాలని విద్యాశాఖ ఉత్తర్వులు విడుదల చేయడంతో వాటిని రద్దు చేయాలని కోరుతూ ఫోరం ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్(ఎఫ్‌పీఎస్‌టీ) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.జగదీశ్వర్, ఆర్.శ్రీనివాస్‌లు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం డీఈఓ సోమశేఖరశర్మకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడికి 6వ తరగతి గణితాన్ని మాత్రమే కేటాయించాలన్నారు. రాష్ట్రంలో సైన్స్ ఉపాధ్యాయుల కంటే గణిత ఉపాధ్యాయులే ఎక్కువగా ఉన్నారని, సైన్స్ ఉపాధ్యాయులకు గణితం కేటాయించటం వల్ల వీరికి పనిభారం ఎక్కువై, గణితం వారికి పని భారం తగ్గుతుందన్నారు. ఏ సబ్జెక్ట్ ఉపాధ్యాయుడు ఆ సబ్జెక్ట్ మాత్రమే చెప్పాలని, తాము సైన్స్ బోధించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. పలు సమస్యలను విన్నవించి విద్యాశాఖ తాజాగా విడుదల చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆదిత్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.

చేతిపంపునకు మరమ్మతు చేయాలని రాస్తారోకో

ఖమ్మంరూరల్: మండలంలోని గొల్లగూడెంలో మరమ్మతుకు గురైన చేతిపంపును తక్షణమే బాగు చేయాలని కోరుతూ గ్రామస్తులు మంగళవారం ఖమ్మం, వరంగల్ ప్రధాన రోడ్‌పై బైఠాయించి రాస్తారోకో చేశారు. మండలంలోని గ్రామాల్లో అధికారులు చేతిపంపులకు మరమ్మతులు చేపడుతున్నారు. ఈక్రమంలో గొల్లగూడెంలో కూడా చేతిపంపుకు మరమ్మతు చేయడానికి పంచాయతీ సిబ్బంది ప్రయత్నించగా.. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి చేతిపంపు తనదంటూ మరమ్మతులు చేయడానికి వీలులేదని అడ్డుకున్నాడు. దీంతో చేతిపంపుకు మరమ్మతులు చేసి తాగునీరు అందించాలని గ్రామస్తులు ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న ఎంపీడీఓ కుమార్ స్పందించి వెంటనే చేతిపంపు మరమ్మతులు చేయాల్సిందేనని ఆదేశించారు. అంతేకా ఎవరైనా అడ్డుకుంటే చట్టప్రకారం చర్యలు తీసుంటామని హెచ్చరించారు. ఎంపీడీఓ సూచన మేరకు చేతిపంపుకు మరమ్మతులు చేయడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు.

ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహాలు, చిత్రపటాలకు నాయకులు, అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేకులు కట్ చేసి స్వీట్లు పంచారు. ఈమేరకు అన్నదానంతో పాటు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం సినీ రంగానికి, తెలుగుజాతి ఔన్నత్యానికి ఎన్టీఆర్ చేసిన సేవలను పలువురు కొనియాడారు.

– సాక్షి నెట్‌వర్క్



ఖమ్మంమయూరిసెంటర్: హైదరాబాద్‌లోని బసవతారకం ఆస్పత్రిలో నివాళులర్పిస్తున్న ఎంపీ నామా నాగేశ్వరరావు



కూసుమంచి: కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు



ఖమ్మంవన్‌టౌన్: బైపాస్ రోడ్డులో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



ఖమ్మంఅర్బన్: జిల్లా టీడీపీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న రామనాథం, తదితరులు



రఘునాథపాలెంలో నివాళులర్పిస్తున్న అఖిల పక్షం నాయకులు

అలరించిన అలనాటి మధుర గీతాలు

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో నందమూరి తారక రామారావు 101వ జయంతి సందర్భంగా మంగళవారం రాత్రి నిర్వహించిన సినీ సంగీత విభావరి కార్యక్రమం ప్రేక్షకులను అలరించింది. ఖమ్మం స్వర మాధురి కల్చరల్ యూనిట్ అధ్యక్షులు ఆదిరాజు పురుషోత్తం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గాయనీ, గాయకులు ప్రకాష్, పున్నయ్య, ఇబ్రాయిల్, శేఖర్, లక్ష్మీనారాయణ, వీవీరెడ్డి,ఝాన్సీ,పావని, మాలతి, భిక్షం, వాణి రంగారావు గీతాలను ఆలపించారు.



గీతాలు ఆలపించిన గాయనీ, గాయకులు